





హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 245 మంగళవారం 6 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేయాలి

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందించాలి

రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు – మిగతా2లో

అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థల ఏర్పాటుకు తెలంగాణ కీలక చర్యలు



తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక పాలసీ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. – మిగతా2లో

విదేశీ వర్క్ వీసాల పై ఈ వారంలో కఠిన చర్యలకు ట్రంప్ సర్కార్ సిద్ధం

- అమెరికన్ ఉద్యోగాలకే తొలి ప్రాధాన్యమంటూ కార్మిక శాఖ ఉన్నతాధికారి సంకేతం
- ఇప్పటికే హెచ్-1బీ వీసాల పై పలు ఆంక్షలు విధించిన ట్రంప్ యంత్రాంగం
- హెచ్-1బీ విధానం పూర్తిగా విఫలమైందన్న ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్



2

టెల్ అవీవ్‌పై దాడికే ఫ్లైదుబాయ్‌లో చేరినట్లు విచారణలో ఒప్పుకోలు

దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చివేసి, 9/11 తరహాలో భారీ విధ్వంసం సృష్టించాలన్న కో-పైలట్ కుట్ర చివరి నిమిషంలో విఫలమైంది. విమానం గాల్లో ఉండగా కెప్టెన్ పై గొడ్డలితో దాడి చేసిన కో-పైలట్‌ను సిబ్బంది, ప్రయాణికులు సాహసోపేతంగా బంధించారు .ఈ ఘటనలో భారత సంతతికి చెందిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ వీరోచితంగా పోరాడి పెను ప్రమాదాన్ని – మిగతా2లో



కేబీఆర్ పార్క్ చుట్టూ ఇక శాశ్వతంగా వన్‌వే: జీహెచ్ఎంసీ కమిషనర్



హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న వన్-వే ట్రాఫిక్ విధానాన్ని శాశ్వతం చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సోమవారం ప్రకటించారు. దీనితో పాటు, ఈ ప్రాంతంలో గతంలో ప్రతిపాదించిన హెచ్-సిటీ ఇన్‌ఫ్రా పనుల్లో కొన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. – మిగతా2లో

సన్న బియ్యం ధరల పై హరీశ్ ఫైర్..

రాష్ట్రంలో నిత్యావసర ధరల నియంత్రణ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ధరల పెరుగుదలతో సామాన్యుడిపై పెను భారం పడుతోందన్నారు. వెంటనే ధరల పెరుగుదల పై సమీక్ష నిర్వాహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. – మిగతా2లో



ఓటర్ల జాబితా సవరణ ఈసీ ప్రక్రియేనన్న రామచందర్ రావు

దొంగ ఓటర్లను, చనిపోయిన ఓటర్లను తొలగించడమే లక్ష్యమని వ్యాఖ్య

ఓవైసీ, కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్న రామచందర్ రావు

ఓడిపోయినప్పుడల్లా ఈసీ, ఈవీఎంలపై నిందలు వేస్తారని విమర్శలు

2



ఓటుకు నోటు కేసులో కీలక మలుపు.. సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

- ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్
- బాధితుడిగా తన వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి
- కేసును కొట్టివేయాలన్న రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ వేళ ఈ పరిణామం

2



భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

సోమవారం నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ లతో కలిసి హాజరై

ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా,నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు,సబ్ కలెక్టర్లు, ఖానాపూర్, ముధోల్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, భూ సంబంధిత అంశాలు, గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భూములకు సంబంధించిన రికార్డులలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత మేరకు సేవలను సులభతరం చేయాలని తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న భూ పరిపాలన,భూ రికార్డుల నిర్వహణ,భూ సమస్యల పరిష్కారం,భూ సంబంధిత దరఖాస్తుల స్వీకరణ--పరిష్కారం, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు, భూ రికార్డుల నవీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్ సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, క్షేత్రస్థాయి పురోగతిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు,రికార్డులలో మార్పులు,హక్కుల నమోదు,ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందేలా చర్యలు చేపట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక,గృహాల మంజూరు, నిర్మాణ ప్రారంభం, వివిధ దశలలో ఉన్న ఇండ్ల సంఖ్య, నిర్మాణాలు పూర్తి కాని కారణాలు, పెండింగ్‌లో ఉన్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గృహ నిర్మాణాల పురోగతిని గ్రామ, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం, శాఖల మధ్య సమన్వయం అందించాలని సూచించారు. నిర్మాణాలు వివిధ దశలలో నిలిచిపోయిన చోట సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.జిల్లాల వారీగా భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం,ప్రభుత్వ గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో ప్రజలకు సంబంధించిన ప్రధాన సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలతో పాటు అవసరమైన చోట అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా ప్రతి శాఖకు స్పష్టమైన కార్యాచరణ ఉండాలని, పెండింగ్‌లో ఉన్న పనులు, దరఖాస్తులు,నిర్మాణాలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా అమలవుతున్నందున, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు.అంతకుముందు నిర్మల్ జిల్లాలోని బాసర ప్రాంతంలో గోదావరి పుష్కరాలకు సంబంధించి రహదారుల అభివృద్ధి పనులు, లోకేశ్వరం మండల కేంద్రం, దస్తురాబాద్ మండలం గొడిసెరాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు.. సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

సన్న బియ్యం ధరల పై హరీశ్ ఫైర్..

రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందన్నారు. ఉత్పత్తి పెరిగితే బియ్యం ధరలు ఎందుకు ఆకాశాన్నంటు తున్నాయని మాజీ మంత్రి ప్రశ్నించారు. 'సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి .. రేవంత్ సర్కార్ నేల చూపులు చేస్తోంది. నిత్యవసర ధరల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. సామాన్యుడిపై పెనుభారం పడుతుంటే పౌరసరఫరాల శాఖ మొద్దు నిద్రలో ఉంది. వెంటనే ధరల పెరుగుదలపై సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలి. నిత్యావసరాల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తుంటే.. ధరలకు అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దారుణం. ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ వైఫల్యానికి సామాన్య ప్రజలే మూల్యం చెల్లిస్తున్నారు. సన్నబియ్యం ధరలు కేవలం నాలుగు నెలల్లోనే 25 శాతం పెరగడం ప్రభుత్వానికి కనిపించడం లేదా? రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం... మరి ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాల్సింది పోయి.. బియ్యం ధరలు ఎందుకు ఆకాశాన్ని అంటుతున్నాయి?' అని ప్రశ్నించారు. 'మీరు ఇస్తున్న సన్నబియ్యం పథకం సఫలం అయితే, ఎందుకు బియ్యం ధరలు అదుపు తప్పుతున్నాయి? మీరు ఇస్తున్న నాణ్యత లేని సన్నబియ్యాన్ని ప్రజలు వినియోగించడం లేదని చెప్పడానికి ఇది నిదర్శనం కాక మరేమిటి? ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నకు ఎమ్ఎస్‌పీ పేరిట దక్కుతున్నది నామమాత్రపు ధర. కానీ మధ్య దళారులకు దక్కుతున్నది క్వింటాకు రూ. 8000 పై మాటే. రైతుకు గిట్టుబాటు ధర లేదు.. వినియోగదారుడికి అందుబాటు ధర లేదు.. లాభపడుతున్నది మాత్రం మధ్య దళారులు? కళ్లముందే ఈ తతంగం అంతా జరుగుతుంటే, ప్రభుత్వంలో ఎందుకు చలనం లేదు? బియ్యం మాత్రమే కాదు.. ఉల్లి రూ. 70, వెల్లుల్లి రూ. 240, పల్లినూనె రూ. 210, పెసరపప్పు రూ. 125, కందిపప్పు రూ. 165 ధరలు అడ్డగోలుగా పెరిగితే సామాన్య కుటుంబం ఎలా బతకాలి? వంటింటి బడ్జెట్ తారుమారవుతున్నా.. పౌరసరఫరాల శాఖ ఏం చేస్తోంది? ధరల పర్యవేక్షణ గాలికి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? ప్రజల జేబులు ఖాళీ అవుతుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం కాదు.. వెంటనే చర్యలు తీసుకోవాలి. బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక మార్జిన్లపై తక్షణం నిఘీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సన్నబియ్యం సహా నిత్యావసరాల ధరలకు వెంటనే అడ్డుకట్ట వేసి, సామాన్యుడిపై పడుతున్న భారం నుంచి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ ఇక శాశ్వతంగా వన్‌వే: జీహెచ్ఎంసీ కమిషనర్

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న వన్-వే ట్రాఫిక్ విధానాన్ని శాశ్వతం చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సోమవారం ప్రకటించారు. దీనితో పాటు, ఈ ప్రాంతంలో గతంలో ప్రతిపాదించిన హెచ్-సిటీ ఇన్‌ఫ్రా పనుల్లో కొన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా సుమారు రూ. 400 కోట్ల మేర ప్రజాధనం ఆదా కానుంది. సోమవారం కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ మార్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం కమిషనర్ మీడియాతో మాట్లాడారు. వన్-వే విధానం, ఫ్రీ-లెఫ్ట్ టర్న్‌ల ఏర్పాటు వల్ల ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, వాహనాల రాకపోకలు మెరుగుపడ్డాయని ఆయన తెలిపారు. సవరించిన ప్రణాళిక ప్రకారం, నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆరు వరుసల స్టీల్ బ్రిడ్జి (ఫ్లైఓవర్) నిర్మిస్తామని, దీనిని ఏడాది కాలంలోనే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అలాగే కేబీఆర్ పార్క్ సమీపంలో ఒక అండర్‌పాస్?ను కూడా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో హెచ్-సిటీ ప్రాజెక్టు కింద రూ. 1,090 కోట్ల అంచనా వ్యయంతో కేబీఆర్ పార్క్ చుట్టూ పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణాన్ని ప్రతిపాదించారు. అయితే, ప్రస్తుతం అమలు చేస్తున్న వన్-వే విధానం విజయవంతం కావడం, కోర్టు కేసుల వంటి పరిణామాల నేపథ్యంలో అధికారులు ఈ ప్రణాళికలను పునఃసమీక్షించారు. ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు అత్యవసరమైన చోట మాత్రమే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని నిర్ణయించారు. ఈ మార్పుల ద్వారా నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, పెద్ద ఎత్తున ప్రజాధనం ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థల ఏర్పాటుకు తెలంగాణ కీలక చర్యలు

తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్‌తో పాటు మరో నాలుగు అంతర్జాతీయ యూనివర్సిటీలు ఫ్యూచర్ సిటీలో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపినట్లు అధికారులు సీఎస్‌కు తెలిపారు. విదేశీ వర్సిటీలను ఆహ్వానించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పెట్టుబడులకు అవకాశం కల్పించడం, అనుమతులు సులభతరం చేయడం, విద్యా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను పాలసీలో చేర్చాలని సంజయ్ జాజు సూచించారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతిపాదిత వర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నాటికి ఈ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇదే సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'పైనా సమీక్షించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దశలవారీగా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2027 డిసెంబర్ నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయాలని, 2028 జూన్ నాటికి ఈ సంఖ్యను 87కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఓటర్ల జాబితా సవరణ ఈసీ ప్రక్రియేనన్న రామచందర్ రావు

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. ఇది బీజేపీ చేస్తున్న కార్యక్రమం కాదని, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన ప్రక్రియ అని స్పష్టం చేశారు. దొంగ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లను జాబితా నుంచి తొలగించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, "ఈ ప్రక్రియను బీజేపీ ప్రవేశపెట్టలేదు, ఇది ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియ అని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఇతర నేతలు తెలుసుకోవాలి. కాంగ్రెస్ హయాంలో కూడా ఇది జరిగింది. అప్పుడు వ్యతిరేకించని వారు ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?" అని ప్రశ్నించారు. కేరళలో ఎస్ఐఆర్ తర్వాత కాంగ్రెస్ గెలిచినా, దానికి వారి వద్ద సమాధానం లేదని ఎద్దేవా చేశారు. "కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి ఎన్నికల్లో ఓడిపోయినప్పుడల్లా ఈసీపై లేదా ఈవీఎంలపై నిందలు వేయడం అలవాటుగా మారింది. గత 12 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉండటంతో ఓవైసీ, కాంగ్రెస్ పార్టీలు విరక్తితో ఉన్నాయి. అందుకే ఎస్ఐఆర్ గురించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి" అని రావు ఆరోపించారు. చనిపోయినవారు, నకిలీ ఓటర్లు, విదేశీయుల పేర్లను తొలగించడం, వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను అక్కడికి మార్చడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని ఆయన వివరించారు.

విదేశీ వర్క్ వీసాల పై ఈ వారంలో కఠిన చర్యలకు ట్రంప్ సర్కార్ సిద్ధం

అమెరికాలో విదేశీయులకు జారీ చేసే ఉద్యోగ వీసా కార్యక్రమాలపై ట్రంప్ యంత్రాంగం తన వైఖరిని మరింత కఠినతరం చేయనుంది. ముఖ్యంగా హెచ్-1బీ వంటి వీసాలపై పర్యవేక్షణను తీవ్రతరం చేస్తూ ఈ వారంలోనే కీలక చర్యలు తీసుకోబోతున్నట్లు అమెరికా కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంథోనీ డి'ఎస్పోసిటో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఈ పరిణామంతో విదేశీ ఉద్యోగులలో, వారిపై ఆధారపడిన కంపెనీలలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆంథోనీ డి'ఎస్పోసిటో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చేసిన ఒక పోస్ట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు."ఈ వారం విదేశీ లేబర్ వీసాల విషయంలో చాలా కీలకమైనది. మేము ఈ అంశాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళ్తున్నాం. అమెరికన్ ఉద్యోగాలు. అమెరికన్ కార్మికులు" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ఏయే వీసా కార్యక్రమాలను లక్ష్యంగా చేసుకుంటున్నారో, ఏ కంపెనీలపై చర్యలు ఉంటాయో? లేదా ఎలాంటి దర్యాప్తులు చేపట్టనున్నారో? ఆయన తన పోస్ట్‌లో స్పష్టంగా వెల్లడించలేదు. ఈ ప్రకటన రాబోయే చర్యల తీవ్రతను సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ట్రంప్ ప్రభుత్వం కొంతకాలంగా అనుసరిస్తున్న విస్తృత విధానంలో భాగమే. ఉపాధి ఆధారిత వలస విధానాలను కఠినతరం చేయడంపై, ముఖ్యంగా హెచ్-1బీ వీసా కార్యక్రమంపై, ట్రంప్ సర్కార్ మొదటి నుంచి దృష్టి సారించింది.

టెల్ అవీవ్‌పై దాడికే ఫ్లైదుబాయ్‌లో చేరినట్లు విచారణలో ఒప్పుకోలు

ఒమన్‌కు చెందిన కో-పైలట్ హమామ్ అల్-హమామి, విమానం టెల్ అవీవ్‌కు సమీపిస్తున్న తరుణంలో జోర్డాన్ గగనతలంలో ఉండగా కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. కెప్టెన్‌ను హతమార్చి, విమానాన్ని ఇజ్రాయెల్‌లోని బెన్ గురియన్ విమానాశ్రయంపై లేదా టెల్ అవీవ్‌లోని ఆకాశహర్మ్యాలపై కూల్చివేయాలని పథకం రచించినట్లు యూఏఈ అధికారుల విచారణలో నిందితుడు అంగీకరించాడు. తలకు బలమైన గాయమైనప్పటికీ కెప్టెన్ స్మిత్ మచ్చర్ అత్యంత ధైర్యసాహసాలతో ప్రతిఘటించారు. ఆయన వెంటనే ఎమర్జెన్సీ సిగ్నల్స్ పంపడంతో పాటు కాక్‌పిట్ తలుపును తెరిచారు. దీంతో అప్రమత్తమైన విమాన సిబ్బంది, ప్రయాణికులు కలిసి కో-పైలట్‌ను నిలువరించి బంధించారు. అనంతరం విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు 'ఆఫ్-డ్యూటీ' పైలట్ల సహాయంతో విమానాన్ని సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. హమామ్ అల్-హమామి తీవ్రవాద భావజాలంతో ప్రభావితమైనట్లు, అల్-ఖైదాకు మద్దతుగా ఆన్‌లైన్‌లో పోస్టులు పెట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ దాడి కోసం గత కొన్ని నెలలుగా అతడు సమాచారం సేకరించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత జులైలోనే ఈ దాడికి ప్రణాళిక వేసినప్పటికీ, అది విఫలమైందని విచారణలో వెల్లడైంది.

సంపాదకీయం

బాధాసర్పదష్టుల సాహితీ బంధువు



ఆ కూలిన ఇంటిలో ఏడుస్తున్నదెవరు? ఆమెకేమైంది?" అని అడిగాడు ఉపాధ్యాయుడు అఘోరనాథుడు. అందుకు తరగతిలో ఒక 11 ఏళ్ళ బాలుడు సమాధానమిస్తూ, "ఆమె ఒక పేదరాలు. ఇళ్లలో పాచిపని చేస్తూ గుడ్డి భర్తను చూసుకునేది. నిన్న రాత్రి ఆ భర్త పోయాడు. ఒంటరిదైపోయింది. అందువల్ల కుమిలి కుమిలి ఏడుస్తూ ఉంది. వీరు గొప్పింటి వారిలాగా దుఃఖాన్ని బిగ్గరగా ప్రదర్శించరు మాస్టర్ ముషాయ్!" అంటూ వయస్సుకు మించిన అనుభవజ్ఞునిలా, దుఃఖ నిర్వచనం చేశాడు. అప్పుడు అఘోరనాథుడు మనస్సులో "దుఃఖపు భిన్న రూపాల్ని గమనించగలిగిన ఈ బుడతడు పెద్దవాడయ్యాక మానవ మనస్తత్వ పరిశీలనలో ప్రసిద్ధికెక్కుతాడు" అని అనుకున్నాడు. బెంగాలీ సాహిత్య వినీలాకాశంలో చల్లని పున్నమి చంద్రునిలా భాసిల్లి, బాధిత హృదయాల కన్నీటి గాథలను కరుణ రసాత్మకంగా చిత్రీకరించిన శరత్ చంద్ర ఛటర్జీయే ఆ బాలుడు. ఒక్క బెంగాలీలనే కాక అన్ని దేశ భాషల పాఠక జన హృదయాలను కదిలించి, ద్రవింపజేసి మహా రచయితగా నీరాజనాలందుకున్నాడు. శరత్ తన కథల్లో జీవితపు అనేక విషయాలతోపాటు నైతిక మాతృత్వం అనే ఉన్నత భావనకు హృద్యంగా జీవం పోశాడు. స్త్రీ జీవితం సార్థకం, పరిపూర్ణం అయ్యేది సొంత బిడ్డలను కని, మాతృత్వాన్ని అనుభవించడమని చాలామంది భావిస్తారు. ఎంతోమంది స్త్రీలు కూడా అలానే ఆలోచించే మనోధర్మానికి భిన్నంగా శరత్ తన రచనల్లో మాతృత్వం అనేది రక్తసంబంధానికి మాత్రమే పరిమితమైనది కాదు, ఎవరైతే పేగుబంధంలేని ఇతరుల పిల్లలపై కూడా మమత, ప్రేమ, అప్యాయతలను కురిపిస్తారో వారు నిజమైన మాతృత్వపు మధురిమలను ఆస్వాదిస్తారని చెబుతాడు. ఇలాంటి మాతృత్వం నుండి పెల్లుబికే మమకారం స్వార్థం నుండి జనించినది కాదు. దీని వెనుక మంచీచెడుల, న్యాయాన్యాయాల స్పృహ ఉంటుంది. ఒకోసారి మనుష్యుల మధ్య భావోద్వేగాలు చెలరేగి, వివేకాన్ని కోల్పోయి, పరుషంగా మాట్లాడడం, అనుచితంగా ప్రవర్తించడం జరుగుతుంది. అది కొన్ని సందర్భాలలో తీవ్ర పర్యవసానాలకు దారితీస్తుంది. శరత్ రాసిన 'బిందుగారబ్బాయి' కథలో పెద్ద కోడలు కొడుకును, చిన్న కోడలు తన సొంత బిడ్డగా ప్రేమిస్తుంది. ఆ పిల్లాడి పెంపకం విషయంలో కోడళ్ళు ఒకరినొకరు కోపంతో గట్టిగా వాదించుకొని, పంతాలకు-- పట్టింపులకుపోయి, వేర్వేరు కాపురాలు పెడతారు. ఆ తరువాత వారిద్దరూ పశ్చాత్తాపం చెందినప్పుడు, పెద్ద కోడలుతో ఆమె భర్త ఇలా అంటాడు: "క్షమించడం నీవు నేర్చుకొనకపోతే నీ పెద్దరికానికి విలువేముంది?" ఇతరులను క్షమించ గలిగేవారే నిజంగా పెద్దవారని శరత్ అభిప్రాయం. 'శ్రీకాంత్' నవలను శరత్ ఆటో బయోగ్రఫీయని చాలామంది భావిస్తారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సాహితీవేత్త రోమారోలా, ఆ నవల మొదటి భాగం చదివి ప్రపంచ సాహితీ అగ్రగణ్యుల్లో శరత్ ఒకరని, నోబెల్ బహుమతికి అర్హుడని ప్రకటించాడు. ఈ నవలలో అన్నదా దీదీ, రాజ్యలక్ష్మి, అభయ, కమలలత ప్రధాన స్త్రీ పాత్రలు. ఒక్కొక్కరిది ఒక విషాద కథ. హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం పతియే ప్రత్యక్ష దైవం. ఆ పతి దుష్టుడు, దుర్మార్గుడు, హంతకుడైనప్పటికీ అతని వెంట నడవాలి. ఈ నీతి సూత్రాన్ని మనోవాక్కాయకర్మగా నమ్మిన అన్నదా దీదీ, హంతకుడై పారిపోయి, తిరిగి పాములుపట్టే వాని వేషంలో వచ్చిన భర్త వెంట వెళ్ళిపోతుంది. ఎవడితోనో లేచిపోయిందనే అపవాదుతో సమా జానికి దూరంగా వెలివేయబడుతుంది. అష్టకష్టాలు అనుభవిస్తుంది. భర్త పాము కాటుకు బలై మరణించిన తరువాత ఎవరికి కనిపించకుండా పోతుంది. ఇక్కడ శరత్, ఒకవైపు మత శాస్త్రాలు బోధించే స్త్రీ పాతివ్రత్యానికి (జష్ట్రుర్ఱ్ఎ) ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే సమాజంలో స్త్రీత్వం (ఎశీఝఅష్ట్రశీశీఎ) విలువను గుర్తించడం లేదని విచారిస్తాడు. మరో పాత్ర అభయను అగ్నిసాక్షిగా వివాహమాడిన భర్త ఆమె మానాన వదలివేసి ఉద్యోగానికై బర్మా వెళ్ళిపోతాడు. ఆమె అదే గ్రామానికి చెందిన రోహిణీ బాబును తోడు తీసుకొని భర్తను వెతుక్కుంటూ బర్మా వెళుతుంది. అప్పటికే ఆ భర్త బర్మా స్త్రీని పెళ్లిచేసుకొని ఉంటాడు. అలా అభయ రావడాన్ని సహించలేని భర్త ఆమెను చాలా హింసిస్తాడు. భరించలేక అభయ తిరిగి రోహిణీబాబు వద్దకు వచ్చి ఉంటుంది. అది చూసి దిగ్భ్రాంతికి గురైన శ్రీకాంతబాబుతో అభయ "నేను కేవలం భార్యను అయినంత మాత్రాన ఆయన అనుమతి లేకుండా ఇంత సుదూరం రావడానికి సాహసించాను. వచ్చి ఆయన ఆనందానికి భంగం కలిగించాను. స్త్రీలలో ఇంతటి సాహసాన్ని ఏ పురుషుడు సహించలేడు. అందుకు శిక్ష ఇది" అని, కుడిభుజంపై పైట కొంగును తొలగించి చూపుతుంది. కొరడాతో కొట్టిన దెబ్బకు లోతుగా చీరుకుపోయి ఉంటుంది. "ఇలాంటి దెబ్బలు నీకు చూపలేని చోట్ల చాలా ఉన్నాయి. నా భర్త అతని బర్మా భార్యతో సుఖంగా జీవించుగాక! అందుకు నాకు అభ్యంతరం లేదు. అయితే నిన్ను ఒక విషయాన్ని అడగాలనుకుంటున్నాను. ఒక భర్త కొరడా బలంతో భార్యకుగల అన్ని హక్కులను కాలదన్ని, చీకటి రాత్రిలో ఆమెను ఒంటరిగా ఇంట్లోనుండి బయటకు గెంటివేస్తే, వేద మంత్రాల శక్తి వల్ల మాత్రమే ఆమె తన బాధ్యతలకు, విధులకు కట్టుబడి ఉండాలా?....ఈ అర్థం, పర్థం లేని మంత్రాలు ఉచ్చరించిన వెంటనే గాలిలో కలిసిపోయాయి.

Ex-MLAగంప గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ సంఘం నాయకులు



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 5,

గర్గుల్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిట్టపురం రవి, నిమ్మ బాబులు, మద్దెల రాజేందర్, నిమ్మ గంగాధర్, చిట్టపురం శేఖర్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి గంప గోవర్ధన్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కబ్రిస్తాన్‌లో గుర్తుతెలియని మృతదేహం



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 05 మాడుగులపల్లి

మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామ శివారులోని కబ్రిస్తాన్‌లో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృత దేహం పూర్తిగా కుళ్లిపోయి, పురుగులు పట్టి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నట్లు సమాచారం. కబ్రిస్తాన్‌లో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఘటనపై విచారణ చేపట్టారు. మృతుడి వివరాలు, మృతికి గల కారణాలు తెలి యాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా అమ్మ హాస్పిటల్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ

కామారెడ్డి 05-10-2026తెహెల్కా న్యూస్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ హాస్పిటల్ ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ . జిల్లా కేంద్రంలో నూతన హాస్పిటల్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంది ంచాలని నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు గూడెం శ్రీనివాస్, భీంరెడ్డి, నౌసిలాల్, అనంత్ రెడ్డి, సుతారి రమేష్, అనంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నౌసిలాల్, కృష్ణారావు, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, రాజగౌడ్, రాజు, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ST సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్,



డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కౌన్సిలర్లు షేరు, సత్యం, అంజాద్, జావీద్, లడ్డు, సిద్దిక్, చిట్టిబాబు, గణేష్, గంగాధర్, మజీద్, కో ఆప్షన్ సభ్యులు ముబషీర్, అలీ బిన్ అబ్దుల్లా, సీనియర్ నాయకులు



పండ్ల రాజు, వెంకట్ రావు, సుదర్శన్, వెంకటేష్, సలీం, భాస్కర్, నవీన్, ఘాజి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 100 మంది ఉపాధ్యాయులను సత్కరించనున్న హిమాయత్‌నగర్ రోటరీ క్లబ్

(హైదరాబాద్,అక్టోబర్ 5, తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, విద్య మరియు సమాజానికి విశేష సేవలందించిన 100 మంది ఉపాధ్యాయులను సత్కరించారు, హిమాయత్‌నగర్ రోటరీ క్లబ్ (డిస్ట్రిక్ట్ 3150) ఒక ప్రత్యేక 'నేషన్ బిల్డర్స్ అవార్డ్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించింది. హైదరాబాద్‌లోని బాగ్లింగంపల్లిలో, ఆర్టీసీ కళ్యాణ మండపం సమీపంలో ఉన్న వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఉపాధ్యాయుల కోసం – రేపటి శిల్పులను సత్కరించడం" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత మెదళ్లను తీర్చిదిద్దడంలో మరియు బలమైన సమాజాన్ని నిర్మించడంలో తమ అంకితభావం, సేవ మరియు నిబద్ధతతో కీలక పాత్ర పోషించిన విద్యావేత్తలను గుర్తించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని రోటరీ క్లబ్ తెలిపింది. ఈ కార్యక్రమంలో 100 మంది ఉపాధ్యాయులకు 'నేషన్ బిల్డర్స్ అవార్డ్ 2026' ప్రదానం చేయనున్నారు. ఉపాధ్యాయులను దేశ నిర్మాతలుగా నిర్వాహకులు అభివర్ణించారు. వారి ప్రభావం తరగతి గదులకే పరిమితం కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులను మరియు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహాయపడుతుందని వారు పేర్కొన్నారు. భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే, భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త మరియు ప్రముఖ ఉపాధ్యాయుడు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఆర్ఐడి 3150, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ అయిన రొటేరియన్ ఎం. హరిహర ప్రసాద్ ముఖ్య అతిథిగా, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు 2026--2028 డిస్ట్రిక్ట్ లెర్నింగ్ ఫెసిలిటేటర్ అయిన రొటేరియన్ రమేష్ వంగాల అతిథిగా హాజరవుతారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షు



లుగా రొటేరియన్ జి. వి. సతీష్ కుమార్, కార్య దర్శిగా రొటేరియన్ సంజు అవినాష్ మరియు అనేక మంది రొటేరియన్ల నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు హిమాయత్‌నగర్ రోటరీ క్లబ్ సభ్యుల భాగస్వామ్యంతో కోశాధికారి పి. శ్రీనాథ్ మరియు రోటరీ క్లబ్ సీనియర్ మెంబర్ ఎస్. శ్యామ్ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల నిస్వార్థ సేవను, ఉజ్వల భవిష్యత్తును నిర్మించడంలో వారి పాత్రను గుర్తించాల్సిన ఆవశ్యకతను రోటరీ క్లబ్ నొక్కి చెప్పింది. ఉపాధ్యాయ వృత్తికి నివాళిగా జరిగే ఈ వేడుకకు విద్యావేత్తలు, రోటరీ సభ్యులు, విశిష్ట అతిథులు హాజరై ఈ కార్యక్రమానికి మద్దతు గా నిలిచారు. ఉత్తమ ఉపాధ్యాయులు, ఉజ్వల విద్యార్థులు, బలమైన భారతదేశం" అనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య సందేశం. ఇది విద్య మరియు సమాజ సేవ పట్ల రోటరీ క్లబ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

రాధా గోవింద మందిరం సందర్శించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

అక్టోబర్ 05 కరీంనగర్ ప్రతినిధి తెహెల్కా న్యూస్ :

రాధ గోవింద మందిర పరిసర ప్రాంతంలోని డ్రైనేజీ నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కరీం నగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా సోమవారం కరీంనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్డు అల్కా పురి కాలనీలో గల శ్రీ శ్రీ రాధ గోవింద మందిరం(ఇస్కాన్ దేవాలయం) ను మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శిం చారు. టెంపుల్ భాధ్యులు ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించి శ్రీ రాధ గోవింద స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఇస్కాన్ దేవాలయ బాధ్యులు స్థానికంగా ఉన్న పలు రకాల సమస్యలను మేయర్ దృష్టికి తెచ్చారు. దీంతో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఇస్కాన్ దేవాలయ పరిసర ప్రాంతాల్లో పర్యటించి చాలా కాలంగా పరిసర ప్రాంతంలో పేరుకుపోయిన డ్రైనేజీ నీటిని తనిఖీ చేసి పరిశీలించారు. సంబధిత సమస్య పరిష్కారంపై అధికారులకు విన్నవించి సమస్య పరిష్కారంకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశి ంచారు. డ్రైనేజీ నీటి సమస్యను త్వరలోనే పరిష్కరించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుం టామని ఇస్కాన్ దేవాలయ నిర్వహాకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మీ- భూమయ్య, ఇస్కాన్ ఆలయ నిర్వహాకులు ప్రభుజీ, డాక్టర్ రాజభాస్కర్ రెడ్డి,



మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీర్ల ఫౌండే షన్ 50 వేల ఆర్థిక సహాయం

-కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచిన
బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత

తెహెల్కా న్యూస్ భువనగిరి05-10-2026.



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్--ఘట్కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో జరిగిన తీవ్ర రైలు ప్రమాదంలో సుమారు 600 గొర్రెలు మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. గొర్రెలే జీవనాధారంగా ఉన్న కిష్టయ్య కుటుంబం ఒక్కసారిగా భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూసింది.ఈ నేపథ్యంలో బాధితకుటుంబా న్ని ఆదుకునేందుకు బీర్లఫౌండేష న్ చైర్‌పర్సన్ బీర్ల అనిత రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయం లో బాధిత కుటుంబానికి అండ గా నిలిచిన ఆమె,వారికి ధైర్యం కల్పించారు.బీర్ల ఫౌండేషన్ తరఫున అందిం చిన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి కొంతమేర ఉపశ మనం కలిగించనుంది. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ఎల్ల ప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్ బీర్ల అనిత తెలిపారు.ప్రమాదంలో జీవనా ధారమైన గొర్రెలను కోల్పోయిన బాధిత రైతు కిష్టయ్యకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇప్పటికే అధికారులను కోరారు.

యాదగిరిగుట్టలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





తెహెల్కా న్యూస్ భువనగిరి 05-10-2026

యాదగిరిగుట్ట పట్టణంలో నల్ల గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ DCCB నూతన భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరుఎమ్మెల్యే బీర్లఅయిలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.సహకార రంగం బలోపే తంతో రైతులు, వ్యవసాయదారులు, గ్రామీణప్రజలకు మరింత మె రుగైన బ్యాంకింగ్ సేవలు అందు బాటులోకి వస్తాయ ని అన్నారు. నూతన భవనం ద్వారాఖాతాదా రులకు సౌకర్యవంతమైన సేవలు అందించడంతో పాటు, రైతులకు అవసరమైన రుణాలు,బ్యాంకిం గ్ సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. యాదగిరి గుట్ట పట్టణం ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరా లకు అనుగుణంగా బ్యాంకింగ్ మౌలిక వసతులను కూడా మరింత అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉందన్నారు. సహకార బ్యాంకుల ద్వారా రైతు లకు అండగా నిలుస్తూ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపే తానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో బ్యాంక్ అధికా రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఖాతాదారులు తదితరు లు పాల్గొన్నారు.

రైతులకు 16గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

-సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ,ఎస్సీ కార్యా లయం
ముందు ధర్నా.

తెహెల్కా న్యూస్ భువనగిరి05-10-2026.



రైతులకు పంటల సాగుకు అవస రమైన 16 గంటల నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిం చాలని సిపిఐ జిల్లా కార్య దర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలనివిద్యుత్ శాఖఎస్సీ కార్యాలయం ముందు భారీధర్నా నిర్వహించడం జరిగింది. ముందుగా గశీజ్ లోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాల యం నుండి ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ చౌ రస్తా మీదుగాఎస్సీ కార్యాలయం వరకు కొనసాగింది అనంతరం ఎస్సీ కార్యాలయంలోని ప్రధాన ద్వారం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురవకపో వడంతో ఇప్పటికే పంటలు ఎండి పోయే పరిస్థితి నెలకొంటున్న నే పథ్యంలో,వ్యవసాయానికినాణ్య మైన విద్యుత్ సరఫరా మరింత కీలకంగా మారిందన్నారు. విద్యు త్ సరఫరాలో అంతరాయాల కా రణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సాగునీటి కోసం ఆధారపడుతున్న బోర్లు, వ్యవసాయ మోటార్లకు నిరంతర విద్యుత్ అవసరమని తెలిపారు. రైతులు పెట్టుబడులు పెట్టి పంట లు సాగు చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాలో కోతలు, అం తరాయాలు ఏర్పడితే పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందనిఅన్నారు. అందువల్ల వ్యవసాయానికి 16 గంటల నాణ్యమైన విద్యుత్ ను హామీ మేరకు అందిం చడం తో పాటు,విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తక్షణమే నివా రించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి,వ్యవసాయ విద్యుత్ సరఫరాను పర్యవేక్షించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు.ఎస్సీ కందాల సురేష్ ధర్నా వద్ద కు వచ్చి సంబంధిత డీఈ,ఏఈ లతో మాట్లాడి ఎక్కడైతే సమస్య ఉందో అక్కడ సమస్యను పరి ష్కరించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలపడం జరి గింది.అనంతరం పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనా రాయణ, చెడే చంద్రయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు గోద శ్రీ రాములు ఎండి ఇమ్రాన్,కళ్లెం కృష్ణ,కొల్లూరి రాజయ్య,చెక్క వెం కటేష్,ఉప్పల ముత్యాలు,పెరబో యిన మహేందర్,ఏశాల అశోక్ జిల్లా సమితి సభ్యులు కల్లేపల్లి మహేందర్,గాదేగానీ మాణిక్యం, అన్నెపు వెంకట్,అన్నేమైన వెంక టేష్,ఉట్కూరి నరసింహ,మారు పాక వెంకటేష్,అనంతుల రాం చంద్రం,గోడల్ల భూషణ్, దాసరి లక్ష్మయ్య,పల్లె మల్లరెడ్డి, సోమన సబిత,బుషపాక నర్సింహా, జక్క దయాకర్ రెడ్డి,కందుల మధు,ఆ లేటి బాలరాజు,పల్లె శ్రీను,పేరబో యిన బంగారి,వడ్లకొండ భారత మ్మ, పెరబోయిన పెంటయ్య, బస్వయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

శభాష్ నరసింహారావు-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోదాడ ,అక్టోబర్ 5(తెహెల్కా న్యూస్)



గ్రామీణ క్రీడాకారులకు నామా నరసింహారావు చేస్తున్న సేవలు అభినందనీయం జాతీయ క్రీడాకా రుడు నామా నరసింహారావును అభినందించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ పోటీల సందర్భంగా సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు నామా నరసింహారావు చేస్తున్న క్రీడా సేవలను తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అభినందించారు. సూర్యాపేట జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకా రులను గుర్తించి, వారికి అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ, సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిది ద్దేందుకు నామా నరసింహారావు చేస్తున్న కృషి అభినం దనీయమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, వారి ప్రతిభను వెలికితీసి సూర్యాపేట జిల్లా కబడ్డీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు, జిల్లా జట్టును అగ్రస్థానంలో నిలిపేందుకు నామా నరసింహారావు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, కబడ్డీ క్రీడ ద్వారా ఎంతోమంది క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న సేవలు మరింత మంది యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఆది శ్రీనివాస్ అన్నారు.ఈ సంద ర్భంగా జాతీయ క్రీడాకారుడు నామా నరసిం హారావును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా సూర్యాపేట జిల్లాలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ క్రీడాకారుడు మద్ది మహేందర్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ , చీఫ్ అడ్వైజర్ జగదీష్ యాదవ్ , అంతర్జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి , వెంకటేష్ గౌడ్ , సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బోర్డ్ డీజీఎం త్రినాథరావు కి బాధితుల తరఫున వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 5

కూకట్‌పల్లి నియోజకవర్గం 4 వ ఫేస్ కాలనీలోని ఎల్.ఐ.జి ఫ్లాట్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు మరియు కలుషిత మంచినీటి సమస్యల పరిష్కారం నిమిత్తం, ఈరోజు వాటర్ బోర్డ్ డీజీఎం త్రినాథరావు కి బాధితుల తరఫున వినతి పత్రం అందజేసిన జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర అడ్వకేట్. వెంటనే త్రినాథ రావు స్పందించి వారి యొక్క సిబ్బందిని సమస్య ఉన్న ప్రాంతానికి పంపించి సమస్య పరిశీలించి, సమస్యలను వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. మన కాలనీ అభివృద్ధికి మరియు సమస్యల పరిష్కారానికి అందరి సహకారం అవసరం అని జనసేన నాయకులు అన్నారు.

నాపై ఐటీ దాడులా.. అసలు నిజాలు తెలుసుకోరా

-రకుల్ ప్రీత్ సింగ్



(ముంబాయి అక్టోబర్ 5 తెహెల్కా న్యూస్)

వార్త ఏదైనా సరే.. నిజానిజాలు నిర్ధారించుకోకుండా కేవలం వ్యూస్, రేటింగ్స్, సంచలనాల కోసమే కథనాలు అల్లేసే ధోరణి మీడియా తయారైంది అంటూ రకుల్ ప్రీత్ సింగ్ ఫైర్ అయ్యారు. ముంబైలోని సుమారు 12 చోట్ల రకుల్ ప్రీత్ సింగ్‌కు చెందిన నివాసాలు, ఆఫీసులపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారంటూ గత రెండు రోజులుగా మెయిన్‌స్ట్రీమ్ మీడియాతో పాటు సోషల్ మీడియాలో కథనాలు తెగ చక్కర్లు కొట్టాయి. ఈ ప్రచారంపై తీవ్ర మనస్తాపానికి గురైన రకుల్.. తాజాగా 'ఎక్స్' వేదికగా నేరుగా రంగంలోకి దిగి ఆ వార్తలన్నింటినీ ఖండిస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియా వేదికగా రకుల్ స్పందిస్తూ మీడియా తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "వాస్తవాలు కనీసం చెక్ చేసుకోకుండా సంచలనం కోసం తాపత్రయపడే కొందరు ఆన్‌లైన్ రిపోర్టర్లు, మెయిన్ స్ట్రీమ్ మీడియా జర్నలిస్టుల తీరు చూస్తుంటే నిజంగా బాధేస్తోంది. అందుకే అసలు వాస్తవాలను అందరికీ ఒకేసారి తేల్చి చెప్పాలనుకుంటున్నా. తాజాగా జరిగిన ఆ ఐటీ సోదాలకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది నాపై జరిగిన దాడి కానే కాదు. నేను ఒక ఆర్మీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చాను. సినీ పరిశ్రమలో నాకు ఎలాంటి గాడ్‌ఫాదర్స్ లేరు. నా స్వయంకృషితో, కష్టపడి పైకొచ్చాను. చట్టాన్ని గౌరవించే బాధ్యతా యుతమైన భారత పౌరురాలిగా 20 ఏళ్ల వయసు నుంచే నా ప్రతి పైసాకు సక్రమంగా పన్నులు చెల్లిస్తున్నాను. వ్యక్తిగతంగా గానీ, ఏ ప్రొడక్షన్ హౌస్ తరపున గానీ ఎలాంటి అక్రమ విదేశీ లావాదేవీల్లోనూ నేను భాగస్వామిని కాను.

-బినామీ ఆస్తులు లేవు ఎవరి గిఫ్టులూ తీసుకోను!

దేశంలో కానీ, విదేశాల్లో కానీ ఎవరి తరపునా నాకు ఒక్క బినామీ ఆస్తి కూడా లేదు. నా కెరీర్‌లో ఇప్పటివరకు ఎవరూ నాకు ఆస్తులను గిఫ్ట్‌గా ఇవ్వలేదు.. నాకంటూ ఒక సూత్రం ఉంది, జీవితంలో ఎవరి నుంచీ అలాంటి ఖరీదైన బహుమతులను నేను తీసుకోను. మీడియా బిజినెస్ నడవడంలో ఎవరికి ఉండే వ్యాపార ఒత్తిళ్లు వారికి ఉంటాయని నాకు తెలుసు. అంతమాత్రాన ఆ ఒత్తిళ్లు నిజాలను తొక్కిపెట్టేలా ఉండకూడదు. ఇంకొకరి పరువు, మర్యాదలు, జీవితాలను బలిపీఠం ఎక్కించి వ్యాపారం చేసుకోకూడదు. నాపై ఇలాంటి నిరాధారమైన, ద్వేషపూరితమైన వార్తలు రాసిన ప్రతి ఒక్కరూ తక్షణమే ఆ తప్పుడు కథనాలను వెనక్కి తీసుకుని, వాస్తవాలను ప్రజలకు స్పష్టం చేయాలని కోరుతున్నాను" అంటూ రకుల్ విజ్ఞప్తి చేశారు.

సామ రమణా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన - ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

ఎల్.బి.నగర్,సెప్టెంబర్ 05,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



చంపాపేట్ మాజీ కార్పొరేటర్ సామ రమణా రెడ్డి మాతృమూర్తి సామ రంగమ్మ నిన్న ఆదివారం సాయంత్రం చంపాపేట్ లోని వారి నివాసం నందు స్వర్గస్తులైనారు. ఉదయం పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్.బి.నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ చంపాపేట్ లోని వారి నివాసానికి వెళ్లి సామ రంగమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.. తదుపరి ఆమె కుమారుడైన సామ రమణా రెడ్డి ని మరియు మిగతా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు...

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

తెహల్కా న్యూస్ భువనగిరి05-10-2026.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,స్థాని క సంస్థలఅదనపు కలెక్టర్ భాస్క ర్ రావు,రెవెన్యూ అదనపు కలెక్ట ర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 131 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పు డు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరి ష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ73,సర్వే ల్యాండ్స్ 12,మున్సిపాలిటీ 10, వ్యవసాయ 6,జిల్లా పరిషత్ 5, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 4,విద్య శాఖ 3,గ్రామీణ అభివృద్ధి 2,పం చాయతీరాజ్ 2,ఉపాధి కల్పన 2,అటవీ 2,పంచాయతీ 2,మైన్స్ వైద్య



ఆరోగ్య,పౌరసరఫరాల, ఇరిగేషన్,లేబర్,సమాచార శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,బీసీ వెల్ఫేర్,శాఖలకు ఒక్కొకటిచొప్పు న వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ



కలె క్టర్లు కృతిక,సాత్విక్,జిల్లా రెవె న్యూ అధికారి జయమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల,జెడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లాగ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌ సింగ్ పీడీ అలివేలు,వివిధ శాఖ ల జిల్లాఅధికారులుపాల్గొన్నారు.



బంగారం ధరలు



manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,49,180	10gms
22 kt	₹	1,36,750	10gms
SILVER	₹	2,28,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి - తెలంగాణ రాష్ట్ర పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల పాండురంగరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 5

తెలంగాణ రాష్ట్రంలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగా పట్టభద్రుల ఓటరు జాబితాల తయారీ ప్రక్రియ ప్రారంభమైనందున, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల పాండురంగరావు కోరారు. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ మరియు వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాలకు తాజా ఓటరు జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాలకు 2026 నవంబర్ 1 అర్హత తేదీగా నిర్ణయించారు. అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటు ంది. ముఖ్యంగా గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదైన వారు కూడా ఈసారి తాజాగా ఫారం 18 సమర్పించాల్సి ఉంటుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. 2026 నవంబర్ 6 వరకు ఫారం 18 దరఖాస్తులను స్వీకరిస్తారు. ముసా యిదా ఓటరు జాబితాను నవంబర్ 25న, తుది ఓటరు జాబితాను డిసెంబర్ 30న ప్రచురించ నున్నట్లు ఎన్నికల షెడ్యూల్‌లో పేర్కొన్నారు. పట్ట భద్రుల నియోజకవర్గంలో ఓటరుగా నమోదు కావాలంటే సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండటంతో పాటు, అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు పట్టా లేదా సమాన మైన విద్యార్హతను పూర్తిచేసి ఉండాలి. ఫారం 18తో పాటు అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. "పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియో గించుకుని గడువు ముగిసేలోపు ఓటరుగా నమోదు చేసుకోవాలి. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు కూడా మళ్లీ ఫారం18 సమర్పించి తమ పేరు పట్టభద్రుల ఓటరు జాబితాలో ఉండేలా చూసు కోవాలి" అని గొట్టు ముక్కల పాండురంగరావు కోరారు. అర్హులైన పట్టబ ద్రులు ఆన్‌లైన్‌లో తెలంగాణ ఎన్నికల ప్రధాన



అధికారి (సీఈవో) వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే సంబంధిత ఈ ఆర్ ఓ, ఏఈఆర్ఓ, నియమిత అధికారుల వద్ద ఫారం 18 సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల పాండు రంగరావు.

ఉగ్రవాదులకు నిధులు సమకూర్చారంటూ వృద్ధుడికి బెదిరింపులు.. లక్షల్లో వసూలు



(హైదరాబాద్ అక్టోబర్ 5తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

హైదరాబాద్, ఉగ్రవాదులకు నిధులు సమకూర్చారంటూ వృద్ధుడిని బెదిరించి.. లక్షల్లో డబ్బులు వసూలు చేసిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. షేట్‌బషీర్‌బాద్‌కు చెందిన 72 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు దారుణంగా మోసం చేశారు. ముంబై పోలీస్ అధికారులమంటూ సదరు వృద్ధుడికి సైబర్ కేటుగాళ్లు ఫోన్ చేశారు. రూ.2 కోట్లు ఉగ్రవాద సంస్థలకు సమకూర్చారంటూ బెదిరింపులకు దిగారు. మనీలాండరింగ్ కేసు నమోదైందంటూ భయపెట్టారు. వీడియో కాల్ చేసి ఓ సీనియర్ పోలీస్ అధికారినంటూ మరో వ్యక్తిని వృద్ధుడికి పరిచయం చేశారు. అంతేకాకుండా విషయం ఎవరికైనా చెబితే కుటుంబసభ్యులను కూడా కేసులో ఇరికిస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. కేసు నుంచి తప్పించేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. కేసు విషయంలో భయాందోళనకు గురైన వృద్ధుడు.. డబ్బులు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. దీంతో బాధితుడి నుంచి విడతల వారీగా డబ్బులు వసూలు చేశారు. దాదాపు రూ.55.20 లక్షలు కాజేశారు. చివరకు మోసాన్ని గుర్తించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. వృద్ధుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసపోవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

సనాతన గ్రంథ పుస్తక అవిష్కరణ మహోత్సవం

తెహెల్కా న్యూస్పలిగొండ 5-10-2026

యాదాద్రి భువనగిరి జిల్లా నాగి రెడ్డిపల్లి గ్రామంలో వెలసిన రామే శ్వరం పుణ్యక్షేత్రంలోసోమవారం సనాతనం పుస్తకం ఆవిష్కరణ ఉత్తర భారతదేశం నుండి 54 మంది పీఠాధిపతుల మఠాధిప తులు ఆశ్రమపతుల ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సమక్షంలో. మహాప్రస్థానం లో సిద్ధగురు శ్రీశ్రీ రామానంద మహర్షి వారికరకమ లములచే సనాతన ధర్మ సహస్ర సూత్రాలు.మహోత్సవంలో పీఠా ధిపతుల సమక్షంలో గ్రంధావిష్క రణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యోగాసనాలు,ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మా నసిక ప్రశాంతత, ఆలోచనల్లో స్పష్టత పెరుగుతాయని పేర్కొ న్నారు. యోగం కేవలం వ్యాయా మం మాత్రమే కాదని, శరీరం, మ నస్సు,ఆత్మ మధ్య సమన్వయం కలిగించే సాధనమని తెలిపారు. ప్రేమ, దయ, క్షమ, సహనం,



సత్యం సేవ వంటి మానవీయ విలువల ను జీవితం లో ఆచరించాలని సూచించారు. కుల, మత, ప్రాంత, భాష భేదాల ను పక్కనపెట్టి అందరూ భారతీ యులమనే భావనతో ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. యోగంతో మనశ్శాంతి సంస్కృ తితో మాన వత్వం ఐక్యతతో బలమైన భారత్ అనే భావనతో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కవిత ఆందోళన

(సింగరేణి అక్టోబర్ 5 తెహెల్క న్యూస్)



సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలంటూ తెలంగాణ రక్షణ సేన ఆందోళనకు దిగింది. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వ ర్యంలో నగరంలోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు 35% వాటా చెల్లించాలని, మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ ఫిట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. నెలకు 2 సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని, మారుపేర్లు (అలియాస్ నేమ్స్) కార్మికుల సమస్య పరిష్కరించాలని పట్టుబట్టారు.మరిన్ని డిమాండ్లు. జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయాలివిజిలెన్స్ పేరుతో ఆపిన డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలి ప్రతి కార్మికుడికి సొంత ఇంటి పథకం కోసం 2 గుంటల భూమి ఇవ్వాలి. సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించాలి సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలి. కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ సిఫార్సుల మేరకు జీతాలు ఇవ్వాలి.ప్రభుత్వం సింగరేణికి బాకీ పడిన రూ.62 వేల కోట్లు వెంటనే చెల్లించాలి.

కాక గడ్డం వెంకటస్వామి 97వ జయంతి

(హైదరాబాద్ అక్టోబర్ 5 తెహెల్క న్యూస్ప్రతినిధి సాగర్)

కాక గడ్డం వెంకటస్వామి 97వ జయంతి సంద ర్భంగా ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్న సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు వెంకట వివేక్ స్వామి మరియు పొన్నం ప్రభాకర్ మంత్రి వర్యులు మహమ్మద్ అజారుద్దీన్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ పీసీసీ ప్రెసిడెంట్ కేశవరావు మాజీ మంత్రులు జానా రెడ్డి గడ్డం వినోద్ మరియు అంజన్ కుమార్ యాదవ్ మరియు ముఖ్య నేతలు ఈరోజు రవీంద్ర భారతి లో జరిగిన ఘనంగా జరిగిన కార్యక్రమంలో మరియు ట్యాంక్ బండి పై కాక విగ్రహానికి పూలను మాలలు వేసి కాకా శ్రీ



వెంకట స్వామి ని గుర్తు చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఖమ్మం 57వ డివిజన్ నుండి రఫీదా ముస్తఫా మాజీ కార్పొరేటర్ మరియు ఎండి జమీల్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

జగదేవపూర్ రోడ్డు పహాడీ నగర్ లో మూసివేసిన ప్రజా మరుగు దొడ్లను పరిశీలించిన వార్డ్ కౌన్సి లర్ మహమ్మద్ లయిక్ అహ్మద్

తెహెల్క న్యూస్ భువనగిరి05-10-2026.

భువనగిరి మున్సిపాలిటీ 30వ వార్డు జగదేవపూర్ రోడ్డు పహాడీ నగర్ లో ఎంతో కాలంగా మూసి వేసి,నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ లయిక్ అహ్మద్ పరి శీలించడం జరిగింది. స్థానిక దుకాణాదారుల మరియు ప్రజలవిజ్ఞప్తి మేరకు మూసివేసిన మరుగుదొడ్ల తాళాలు తెరిపించి లోపల పరిస్థితిని పరిశీలించారు త్వరితగతిన మరమ్మతులు, శానిటేషన్,నీటి వసతి, విద్యుత్ కల్పించి ప్రజలకు తిరిగి అందు బాటులోకి తీసుకువస్తామని కౌన్సిలర్ తెలిపారు. స్వచ్ఛ భువనగిరి లక్ష్యంగా ప్రజ ల సౌకర్యార్థం ఈ చర్యలు చేప డుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏరియా ఇన్చార్జ్ గుడ్డంకి రాము లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల ప్రజా సంబంధాల అధికారుల (PRO) అవగాహన సదస్సు

-పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



(హైదరాబాద్ అక్టోబర్ 5 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే భవన్ వేదికగా శాసనసభ్యుల (మ్మెల్యేస్) వద్ద పనిచేసే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ల పిఆర్ఓస్ కోసం ఏర్పాటు చేసిన “వన్ డే వర్క్‌షాప్” ఒక రోజు అవగాహన సదస్సు లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజాప్రతినిధులకు మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే పి.ఆర్.ఓ ల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలోనూ, సమాచార మార్పిడిని వేగవంతం చేయడంలోనూ మెరుగైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పి.ఆర్.ఓ లు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ జన్మదిన వేడుకలు



ఎల్.బి.నగర్,సెప్టెంబర్ 05,తెహెల్కా న్యూస్ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు ఆయనను ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జోర్కా రాము ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నక్క జంగయ్య గౌడ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు పనిగొట్టి ఎల్లయ్య, రంగారెడ్డి జిల్లా బీఎస్పీ నాయకులు ఒదిగల బాబు, రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి గోగికార్ కిషోర్ లాల్, రాజు, జంగయ్య, వెంకటేష్, రవి నాయక్, జెనిగె అరుణ్, గడ్డమీద ముఖేష్, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జెనిగె విష్ణువర్ధన్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.జెనిగె విష్ణువర్ధన్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సత్కరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

జనగామ జిల్లాకి విచ్చేసిన చత్తీస్గడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ వెంకట్రావు



(జనగామ అక్టోబర్ 5 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లాకి విచ్చేసిన చతిస్గడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ వెంకట్రావు రావడం జరిగింది వారి కుటుంబ సభ్యులు అయినా అత్తగారు జనగామ వాస్తవ్యులు కావడంతో వారి 11వ రోజు కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది బిజెపి జనగామ జిల్లా పార్టీ నాయకులు జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి పెద్దోజు జగదీష్ చత్తీస్గడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ వెంకట్రావు ని మర్యాదపూర్వకంగా కలిసి జనగామ బిజెపి పార్టీ యొక్క స్థితిగతులను చర్చించుకోవడం జరిగింది బిజెపి పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేసి తెలంగాణలో బిజెపి పార్టీని తీసుకురావాల్సిందిగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దూసర శివకృష్ణ శ్రీనివాస్ గజ్జి మధు తదితరులు పాల్గొన్నారు

నేడు హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గాలలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

- మంత్రి ఉత్తమ్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోదాడ, అక్టోబర్ 5 (తెహెల్కా న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంతి భట్టి విక్రమార్క నేడు హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గాలలో పర్యటించనున్నారు. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టు వద్ద ఉన్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జెన్కో పవర్ స్టేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్ తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించనున్నారు. తదనంతరం గరిడేపల్లి మండలం కుతూబుషా పురం గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించనున్నారు. కోదాడ నియోజకవర్గ పరిధిలోని మునగాల మండలంలో రూ.9.6 కోట్ల తో హరే కృష్ణ మిషన్ సహకారంతో 60 వేల మంది ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు నిర్మిస్తున్న మోడ్రన్ కమ్యూనిటీ కిచెన్ హాల్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారు. హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గాలలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన ను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.



ఎన్నికలు వ్యాపారంగా మారితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది

-ఎన్నికల ఖర్చు తిరిగి రాబట్టుకునే రాజకీయ సంస్కృతికి ముగింపు పలకాలి

-ప్రజలు రాజకీయ నాయకుల కోసం కాదు.. తమ కుటుంబాల భవిష్యత్తు కోసం ఆలోచించాలి: డా. కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 5: తెహెల్కా న్యూస్/శ్యామ్ కె వుడ్.,

ఎన్నికల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధికారంలోకి వచ్చి, ఆ ఖర్చును పదవీకాలంలో అవినీతి మార్గాల్లో తిరిగి రాబట్టుకోవాలనే రాజకీయ సంస్కృతి ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త డా. కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఒక అభ్యర్థి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఆ మొత్తాన్ని కేవలం రాజకీయ ఖర్చుగా చూడ కూడదని, “అది తిరిగి సంపాదించుకోవాల్సిన పెట్టుబడిగా మారినప్పుడు ప్రజలపై దాని భారం పడుతుంది” అని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల్లో పెట్టిన డబ్బును తిరిగి రాబట్టుకోవడానికి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించడం, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, అనుమతులు, కాంట్రాక్టులు, ప్రభుత్వ వ్యవహారాల్లో అక్రమ వసూళ్లకు పాల్పడటం వంటి వ్యవస్థ ఏర్పడితే అది ఒక్క వ్యక్తి అవినీతి కాదని, రాజకీయ నాయకులు--వ్యాపారులు--అధికారుల మధ్య ఏర్పడే ఒక అవినీతి ఎకోసిస్టంగా మారుతుందని డా. గోపాల్‌రెడ్డి అన్నారు.

-ఎన్నికల ఖర్చు చివరకు ఎవరు భరిస్తారు?

“ఒక అభ్యర్థి ఎన్నికల్లో భారీగా ఖర్చు చేశాడు. గెలిచిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి సంపాదించుకోవాలనే ఆలోచన మొదలైతే, ప్రజాసేవ ఎక్కడ ఉంటుంది? పదవి ప్రజల కోసం కాకుండా పెట్టుబడిపై రాబడి కోసం ఉపయోగించే పరిస్థితి వస్తుంది. చివరకు ఆ డబ్బు భారాన్ని భరించేది ప్రజలే” అని ఆయన అన్నారు.అవినీతిని అరికట్టడానికి కేవలం చిన్నస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఎన్నికలలో డబ్బు ప్రవాహం, రాజకీయ నిధుల పారదర్శకత, ఎన్నికల వ్యయ నియంత్రణ, అధికార దుర్వినియోగం వంటి అంశాలపై సమగ్ర సంస్కరణలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

-పేదలు, మధ్యతరగతి, సంపన్నులు -- రాజకీయ వ్యవస్థ ప్రభావం వేర్వేరు

రాజకీయ ప్రచారంలో సమాజంలోని వివిధ వర్గాల బలహీనతలను ఉపయోగించుకునే ధోరణి పెరుగుతోందని డా. గోపాల్‌రెడ్డి అన్నారు.పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపకుండా తాత్కాలిక ఉచిత పథకాలతో వారి సమస్యలను పరిష్కరించామని చెప్పడం సరైన విధానం కాదని, పేదరిక నిర్మూలనకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్యం, ఆర్థిక భద్రత వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.మరోవైపు, మధ్యతరగతి ప్రజలను కులం, మతం, ప్రాంతం, వ్యక్తి ఆరాధన, రాజకీయ భావోద్వేగాల ద్వారా నిరంతరం ప్రభావితం చేయడం వల్ల వారి అసలు సమస్యలు --- ఉద్యోగం, ఆదాయం, పిల్లల విద్య, వైద్యం, ఇల్లు, రుణాలు, ధరల పెరుగుదల --- వెనుకబడుతున్నాయని ఆయన అన్నారు.

-సోషల్ మీడియా ఎమోషనల్ హైజాక్ నుంచి బయటపడాలి

“ప్రతి రోజు ఉదయం పేపర్, రోజంతా సోషల్ మీడియా పోస్టులు, సాయంత్రం టీవీ చర్చలు చూస్తూ రాజకీయ ఆవేశంలో మునిగిపోవడం వల్ల మన కుటుంబానికి ఏం లాభం? మన ఆరోగ్యం, మన సమయం, మన ఆదాయం, మన పిల్లల భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి” అని డా. గోపాల్‌రెడ్డి సూచించారు.రాజకీయ అభిప్రాయం కలిగి ఉండటం తప్పు కాదని, అయితే రాజకీయ అభిమానం వ్యక్తిగత జీవితం, కుటుంబ సంబంధాలు, మానసిక ప్రశాంతతను దెబ్బతీసే స్థాయికి వెళ్లకూడదని ఆయన అన్నారు.

-ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, సంస్థలు, కుటుంబాల అప్పులు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే సంవత్సరాల్లో యువతపై ఆర్థిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.“గతంలో తీసుకున్న అప్పులను భవిష్యత్ తరాలు తీర్చాల్సిన పరిస్థితి రాకుండా ఆర్థిక క్రమశిక్షణ అవసరం. ఆదాయం పెంచుకోవడం, అనవసర ఖర్చులను తగ్గించడం, పొదుపు చేయడం, కుటుంబ ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని ఆయన అన్నారు.

-ప్రజలకు డా. గోపాల్‌రెడ్డి సూచనలు

రాజకీయ వార్తలను ఆలోచనాత్మకంగా మాత్రమే చూడాలి. సోషల్ మీడియా రాజకీయ ప్రచారాన్ని వాస్తవాలతో పరిశీలించాలి. కులం, మతం, ప్రాంతం పేరుతో భావోద్వేగాలకు లోనుకాకూడదు. కుటుంబ ఆరోగ్యం, పిల్లల విద్య, భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలి. అనవసర ఖర్చులను తగ్గించి పొదుపు పెంచాలి. అప్పుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎన్నికల సమయంలో అభ్యర్థుల విధానాలు, పనితీరు, నిజాయితీ, ప్రజా సేవా దృక్పథం ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి.“రాజకీయ నాయకుడి కోసం ఏడవకండి... మీ కోసం, మీ పిల్లల కోసం ఆలోచించండి.మీ ఓటు మీ హక్కు మాత్రమే కాదు --- మీ కుటుంబ భవిష్యత్తుపై మీ నిర్ణయం.” అని డా. కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు.



చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

-సేవాదళ్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష.

తెహెల్కా న్యూస్ భువనగిరి05-10-2026.

గాంధీ భవనంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో గాంధీ సత్యాగ్రహ దీక్ష చేశారు.దీక్షకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సల హాదారుడుమాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆర్యవైశ్య కార్పొరే షన్ చైర్మన్ సుజాత గాంధీ దీక్ష కు మద్దతు తెలియజేశారు.ఈ దీక్ష సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలి.ఓటు హక్కు ప్రతి పౌరు డు కలిగి ఉన్నప్పుడే కొంతమంది తల్లిదండ్రుల ఆధార్ కార్డులు సరిగా లేక కొన్ని కారణాలు నోటీ సుల ద్వారా ఓట్లని తొలగించ డం పెద్ద తప్పుగా భావించి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమా ర్ వెంటనే రాజీనామా చేయాలి. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రం లో ఈ సత్యాగ్రహ దీక్ష రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు ఆధ్వర్యం లో జిల్లా,మండలాల నందు దీక్ష కార్యక్రమాలు రాజీనామా చేసే వరకు ఈ దీక్షలు కొనసాగిస్తాం. కావున కమిషనర్ ఎలక్షన్ రాజీ నామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవాదళ్





ఆర్గనైజర్ సామ ల రవీందర్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుబ్బురి శ్రీనివాస్ జిల్లా సేవాదళ్ నాయకులు డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం: చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్

-పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన ‘పోషణ్ మాసం’ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్టోబర్ 5 తెహెల్కా న్యూస్

ఈ సందర్భంగా మహిళలకు, చిన్నారులకు పోష కాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని, ప్రతి కుటుంబం సమతుల్య ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చైర్‌పర్సన్ సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం,పుట్టిన ఆడ పిల్లలకు బేబీ కిట్లు,అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాను ప్రకాష్,CDPO సుజాత,ఇంచార్జ్ DWO ఆఫీసర్ వెంకటేష్,సూపర్ వెయిజర్



కవిత, అంగన్వాడీ ఉపాధ్యాయులు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

బ్యాంకుల్లో నగదు ఫుల్

ఒక్కరోజులో రూ.2.10 లక్షల కోట్లు లాగేసిన ఆర్బీఐ!



బ్యాంకింగ్ వ్యవస్థలో భారీగా ఉన్న అదనపు నగదును 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఆర్బీఐ) వెనక్కి తీసుకుంది. సోమవారం నిర్వహించిన రెండు ఓవర్‌నైట్ 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో' (వీఆర్ఆర్ఆర్) వేలం ద్వారా బ్యాంకుల నుంచి ఏకంగా రూ.2,10,192 కోట్లను ఆర్బీఐ వెనక్కి లాగింది. బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దాన్ని నియంత్రించేందుకు ఈ చర్య చేపట్టింది.మొదటి వేలంలో రూ.2 లక్షల కోట్లను తీసుకునేందుకు ఆర్బీఐ నోటిపై చేయగా.. బ్యాంకులు రూ.2,10,688 కోట్లకు బిడ్లు దాఖలు చేశాయి. ఇందులో రూ.2,00,050 కోట్లను ఆర్బీఐ స్వీకరించింది. సగటు వడ్డీ రేటు 5.24 శాతంగా నమోదైంది.రెండో వేలంలో మాత్రం బ్యాంకుల నుంచి స్పందన తక్కువగా వచ్చింది. రూ.50 వేల కోట్లను తీసుకునేందుకు ఆర్బీఐ అవకాశం కల్పించగా.. కేవలం రూ.10,142 కోట్లకు బిడ్లు వచ్చాయి. వచ్చిన మొత్తం బిడ్లను ఆర్బీఐ స్వీకరించింది.ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవస్థలో అదనపు నగదు భారీగా ఉంది. అక్టోబర్ 4 నాటికి ఈ మిగులు లిక్విడిటీ సుమారు రూ.5.16 లక్షల కోట్లుగా ఉన్నట్లు ఆర్బీఐ గణాంకాలు చెబుతున్నాయి. గత రెండు నెలలుగా ఆర్బీఐ పలుమార్లు వీఆర్ఆర్ఆర్ వేలాలు నిర్వహిస్తూ ఈ అదనపు నగదును తగ్గిస్తోంది. స్వల్పకాలిక రుణ మార్కెట్‌లో వడ్డీ రేట్లు రెపో రేటుకు దగ్గరగా ఉండేలా చూడటం కూడా దీని లక్ష్యం. విదేశాల్లో ఉన్న భారతీయులు బ్యాంకుల్లో జమ చేసిన ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లతో పాటు.. నెలాఖరులో ప్రభుత్వం జీతాలు, పెన్షన్ల కోసం చేసే చెల్లింపులు కూడా బ్యాంకుల్లో నగదు లభ్యతను పెంచాయి. లిక్విడిటీ ఇంకా ఎక్కువగానే ఉండటంతో.. రానున్న రోజుల్లోనూ వీఆర్ఆర్ఆర్ వంటి చర్యలను ఆర్బీఐ కొనసాగించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.వీఆర్ఆర్ఆర్ అంటే ఏమిటి? వీఆర్ఆర్ఆర్ అంటే 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో'. బ్యాంకుల దగ్గర అవసరానికి మించి నగదు ఉన్నప్పుడు.. ఆ అదనపు డబ్బును కొంతకాలం ఆర్బీఐ వద్ద ఉంచుకునే విధానమే వీఆర్ఆర్ఆర్. ఇందుకు ఆర్బీఐ బ్యాంకులకు వడ్డీ చెల్లిస్తుంది. వడ్డీ రేటు ముందే నిర్ణయించకుండా వేలం ద్వారా ఖరారు చేస్తారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలో అదనంగా ఉన్న నగదు కొంతకాలం మార్కెట్ నుంచి బయటకు వెళుతుంది. తద్వారా స్వల్పకాలిక వడ్డీ రేట్లను నియంత్రించేందుకు ఆర్బీఐకి వీలు కలుగుతుంది.డబ్బు ఎలా వెనక్కి తీసుకుంటుంది? ఆర్బీఐ ముందుగా వీఆర్ఆర్ఆర్ వేలాన్ని ప్రకటి స్తుంది. ఎంత మొత్తాన్ని తీసుకోవాలనుకుంటుందో చెబుతుంది. బ్యాంకులు తమ దగ్గర ఉన్న అదనపు నగదులో ఎంత మొత్తాన్ని ఇవ్వగలవో, ఏ వడ్డీ రేటుకు ఇవ్వాలనుకుంటున్నాయో బిడ్లు వేస్తాయి. ఆర్బీఐ ఎంపిక చేసిన బిడ్లను స్వీకరించి ఆ మొత్తాన్ని తాత్కాలికంగా తన వద్దకు తీసుకుంటుంది. గడువు ముగిసిన తర్వాత అసలు మొత్తాన్ని వడ్డీతో కలిపి బ్యాంకులకు తిరిగి చెల్లిస్తుంది. అంటే ఆర్బీఐ బ్యాంకుల డబ్బును శాశ్వతంగా తీసుకోదు.. కొంతకాలం తన వద్ద ఉంచుకుని లిక్విడిటీని నియంత్రిస్తుంది.

రూ.1.83 లక్షలకే హోండా కొత్త అడ్వెంచర్ బైక్.. ఫీచర్లు ఇవే!



భారత్‌లో అడ్వెంచర్ బైక్‌లకు డిమాండ్ పెరుగుతున్న వేళ హోండా రెండు కొత్త బైక్‌లను తీసుకొచ్చింది. ఎక్స్‌ఆర్300ఎల్, ఎక్స్‌ఆర్300 ర్యాలీ పేరుతో వచ్చిన ఈ బైక్‌లు రోజువారీ ప్రయాణాలతో పాటు ఆఫ్‌రోడ్ రైడింగ్, లాంగ్ టూర్లను దృష్టిలో పెట్టుకుని రూపొందించారు. ముఖ్యంగా తక్కువ బరువు, ఆఫ్‌రోడ్ సామర్థ్యం, ధర విషయంలో ఇవి ఈ విభాగంలో ఉన్న పలు మోడళ్లకు గట్టి పోటీ ఇవ్వనున్నాయి.హోండా ఎక్స్‌ఆర్300ఎల్ ధర రూ.1.83 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. ఎక్స్‌ఆర్300 ర్యాలీ ధర రూ.2.08 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా ఉంది. ఈ రెండు బైక్‌లలో ఒకే ప్లాట్‌ఫామ్, ఇంజిన్ ఇచ్చారు. అయితే వీటి ఉపయోగం మాత్రం కొంత భిన్నంగా ఉంటుంది.ఎక్స్‌ఆర్300ఎల్‌ను ప్రధానంగా ఆఫ్‌రోడ్ రైడింగ్ కోసం రూపొందించారు. ఎక్స్‌ఆర్300 ర్యాలీలో పెద్ద ఫ్రంట్ ఫెయిరింగ్, పొడవైన విండ్‌స్క్రీన్, అదనపు బాడీ వర్క్ ఉన్నాయి. ఇవి సుదూర ప్రయాణాల్లో రైడర్‌కు మరింత సౌకర్యం అందించేలా ఉంటాయి. ఈ రెండు బైక్‌లలో 286 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఉంటుంది. ఇది సుమారు 24.3 హెచ్‌పీ పవర్, 26.5 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. పనితీరు పరంగా ఇవి హోండా ఎక్స్‌పల్స్ 210, రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ మధ్యలో నిలుస్తాయి. బైక్‌లలో అప్‌సైడ్ డౌన్ ఫ్రంట్ ఫోర్కులు, రియర్ మోనోషాక్, ముందు వెనుక డిస్క్ బ్రేకులు, వైర్-స్పోక్ వీల్స్, డ్యూయల్ పర్పస్ టైర్లు ఉన్నాయి. పొడవైన సస్పెన్షన్ ట్రావెల్ ఆఫ్‌రోడ్ రైడింగ్‌కు ఉపయోగపడుతుంది

స్పోర్ట్స్

15 ఏళ్ల వైభవ్‌ను స్టార్‌గా తీర్చిదిద్దుతున్న టీమిండియా.. మోర్కెల్ చెప్పిన మాస్టర్ ప్లాన్!



టీమిండియాలోకి వచ్చిన యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని పెద్ద ఆటగాడిగా తీర్చిదిద్దేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి పెడుతోంది. సీనియర్ ఆటగాళ్ల మధ్య ఉండటం, వాళ్లను గమనించడం, ప్రశ్నలు అడగడం ద్వారా 15 ఏళ్ల వైభవ్ ఎంతో నేర్చుకోగలడని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు. వెస్టిండీస్‌తో మంగళవారం ప్రారంభమయ్యే ఐదు టీ20ల సిరీస్‌కు ముందు అతను ఈ వ్యాఖ్యలు చేశారు.వైభవ్‌కు తుది జట్టులో అవకాశం వచ్చినా.. రాకపోయినా అతడి ఎదుగుదల ఆగదని మోర్కెల్ అన్నారు. మ్యాచ్ ఆడకపోయినా డ్రెస్సింగ్ రూమ్‌లో సీనియర్ ఆటగాళ్లతో గడపడం, వాళ్లు ప్రాక్టీస్‌కు ఎలా సిద్ధమవుతున్నారు? ఇన్నింగ్స్‌ను ఎలా ప్లాన్ చేస్తున్నారు? పరిస్థితులకు తగ్గట్టుగా ఎలా స్పందిస్తున్నారు? అన్నది గమనించడం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు."ప్రాక్టీస్‌లో ఈ ఆటగాడు ఏం చేస్తున్నాడో చూడు. అతడు తొలి 15 బంతులను ఎలా ఎదుర్కొంటున్నాడు? పిచ్ నుంచి సహకారం లభిస్తే ఎలా ప్లాన్ చేస్తున్నాడు? అని యువ ఆటగాళ్లను ఆలోచించేలా చేస్తాను" అని మోర్కెల్ తెలిపాడు.ప్రతి ప్రాక్టీస్ సెషన్ తర్వాత వైభవ్ ఏం నేర్చుకున్నాడో అడుగుతానని చెప్పాడు. "నేను ఫాస్ట్ బౌలర్‌ను. బ్యాటింగ్ గురించి ఎక్కువగా చెప్పలేను. కానీ బస్సులో అతడిని 'ఈ రోజు ఏం నేర్చుకున్నావు? ఆ ఆటగాడి బ్యాటింగ్‌లో ఏం గమనించావు?' అని అడుగుతాను. ఇలా అడగడం వల్ల అతడు ఆలోచిస్తాడు. తర్వాత నెట్స్‌లోకి వచ్చినప్పుడు ఆ విషయాలను గమనించి తన ఆటకు తగ్గట్టుగా మార్చుకుంటాడు" అని వివరించాడు.ఇక భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్ తొలి మ్యాచ్ లక్నోలోని ఏకానా స్టేడియంలో జరగనుంది. ఆసియా క్రీడల నుంచి తిరిగొచ్చిన ఆటగాళ్ల ఫిట్‌నెస్, ప్రయాణ అలసటను పరిశీలించిన తర్వాత తుది జట్టును ఎంపిక చేస్తామని మోర్కెల్ తెలిపాడు.గాయంతో కొంతకాలం దూరమైన మయాంక్ యాదవ్ తిరిగి జట్టులోకి రావడం కూడా భారత్‌కు కీలకమేనన్నారు. అతడి వేగం ప్రత్యేక ఆయుధమని చెప్పాడు. నెట్ బౌలర్‌గా మొదలై ఇప్పుడు భారత్ తరఫున ఆడే స్థాయికి చేరుకున్న ప్రిన్స్ యాదవ్ కష్టపడిన తీరును మోర్కెల్ ప్రశంసించాడు.

2027 ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ అత్యంత కీలకం: దినేశ్ కార్తీక్



2027 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టుకు సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మ సేవలు అత్యంత కీలకం కానున్నాయని టీమిండియా మాజీ వికెట్ కీపర్-బ్యాటర్ దినేశ్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ అపారమైన అనుభవం, ప్రస్తుత ఫామ్ జట్టుకు అతిపెద్ద బలమని, ముఖ్యంగా యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు అతని మార్గదర్శకత్వం ఎంతో అవసరమని కార్తీక్ పేర్కొన్నాడు.వెస్టిండీస్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్‌ను దినేశ్ కార్తీక్ ఉదాహరణగా చూపించాడు. గువాహటిలో జరిగిన మ్యాచ్‌లో ఛేజింగ్ సమయంలో రోహిత్ శర్మ సాధించిన సెంచరీ అతని ఫామ్‌కు నిదర్శనమని ప్రశంసించాడు. ఆటలో ఎదురయ్యే తీవ్ర ఒత్తిడితో కూడిన పరిస్థితులను ఎదుర్కోవడంలో రోహిత్ అనుభవం గిల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నాడు.ఈ విషయంపై కార్తీక్ మాట్లాడుతూ.. "ఒక కెప్టెన్‌గా, నాయకుడిగా ఆటలో ఉత్కంఠభరితమైన క్షణాల్లో రోహిత్ ఇచ్చే సలహాలు అమూల్యమైనవి. ముఖ్యంగా ఒక పెద్ద మ్యాచ్‌లో, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కచ్చితంగా రోహిత్ వైపే చూస్తాడని, అతనిపైనే ఆధారపడతాడని నేను భావిస్తున్నాను" అని స్పష్టం చేశాడు. సీనియర్ ఆటగాడిగా, మాజీ కెప్టెన్‌గా జట్టులో రోహిత్ పోషించే పాత్ర కీలకమని పేర్కొన్నాడు. కాగా, వన్డే ఫార్మాట్‌లో తనకు ఇంకా 'పని మిగిలి ఉంది' అని, 2027 ప్రపంచకప్‌లో ఆడాలనే తన కోరికను రోహిత్ శర్మ ఇటీవల బహిరంగంగా వెల్లడించాడు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ మెగా టోర్నమెంట్‌లో ఆడటమే లక్ష్యంగా హిట్‌మ్యాన్ ముందుకు సాగుతున్నాడు. వన్డేల్లో నిలకడగా పరుగులు సాధిస్తుండటంతో, రాబోయే ప్రపంచకప్ కోసం భారత జట్టు రూపొందించే ప్రణాళికల్లో రోహిత్ శర్మ కేంద్ర బిందువుగా కొనసాగుతున్నాడు.

గంగూలీ కెప్టెన్సీలో టీమిండియా లక్ష్యం అదే.. సెహ్వాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

సౌరవ్ గంగూలీ నాయకత్వంలో టీమిండియా ఎలా ఆడేదో మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. విదేశీ గడ్డపై వీలైనన్ని మ్యాచ్‌లు గెలవాలన్నదే అప్పటి జట్టు ప్రధాన లక్ష్యమని చెప్పాడు. ప్రస్తుత టీమిండియా ఆటతీరుపై మాత్రం తాను మాట్లాడలేనని స్పష్టం చేశాడు.'రైజ్ అండ్ ఫాల్' రెండో సీజన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సెహ్వాగ్ ఐఏఎన్ఎస్‌తో మాట్లాడాడు. ఈ సందర్భంగా అప్పటి జట్టు ఆలోచనా విధానాన్ని వివరించాడు. "నేను దాదా నాయకత్వంలోని జట్టులో ఉన్నాను. కాబట్టి ఆ జట్టు ఆలోచనా విధానం గురించి చెప్పగలను. ప్రస్తుత జట్టులో నేను లేను. వారి ఆటతీరు గురించి నాకు పూర్తిగా తెలియదు. అందుకే దానిపై మాట్లాడలేను" అని సెహ్వాగ్ అన్నాడు.గంగూలీ నాయకత్వంలో తమ ప్రధాన లక్ష్యం అంతర్జాతీయ మ్యాచ్ లలో ఎక్కువగా గెలవడమేనని చెప్పాడు. విదేశీ గడ్డపై విజయాలు సాధించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని తెలిపాడు. ఆ లక్ష్యాన్ని జట్టు సాధించిందని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు.తాను ఎప్పుడూ దూకుడుగా ఆడేవాడిని కాదని కూడా సెహ్వాగ్ గతంలో చెప్పిన విషయాన్ని ప్రస్తావించాడు. మ్యాచ్ పరిస్థితిని బట్టి తన ఆటతీరును మార్చుకునేవాడినని తెలిపాడు. అవసరమైనప్పుడు రక్షణాత్మకంగా కూడా ఆడానని చెప్పాడు.సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ ఒకప్పుడు ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీల్లో ఒకటిగా నిలిచింది. ఇద్దరూ కలిసి



టీమిండియా ఎన్నో విజయాల్లో కీలక పాత్ర పోషించారు.'రైజ్ అండ్ ఫాల్' రెండో సీజన్‌కు సెహ్వాగ్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్నాడు. గత సీజన్‌లో ఈ బాధ్యతలు నిర్వహించిన అశ్నీర్ గ్రోవర్ స్థానంలో అతడు వచ్చాడు. ఈ రియాలిటీ షోలో 15 మంది కంటెస్టెంట్లు 42 రోజుల పాటు పోటీపడతారు. అధికారాన్ని దక్కించుకోవడం, వ్యూహాలు, పొత్తులు ఈ ఆటలో కీలకంగా ఉంటాయి. ఈ షో అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌లో ప్రసారం అవుతోంది.

‘అలీబాబా ఔర్ 40 భూత్’ (జియో హాట్ స్టార్) సిరీస్ రివ్యూ!



హిందీ నుంచి ఓ భారీ హారర్ కామెడీ థ్రిల్లర్ రీసెంటుగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సిరీస్ పేరే ‘అలీబాబా ఔర్ 40 భూత్’. ఆశా నేగి – విశాల్ వశిష్ఠ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సిరీస్ కి, కోణార్క్ ముఖర్జీ ... రిషవ్ అగర్వాల్ దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 11వ తేదీ నుంచి ‘జియో హాట్ స్టార్’లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. వారానికి 4 ఎపిసోడ్స్ చొప్పున వదులుతున్నారు. ఇంతవరకూ 16 ఎపిసోడ్స్ అందుబాటులోకి వచ్చాయి. కథలోకి వెళితే .. అది ‘జూలియా’ అనే ప్రాంతం. అక్కడ ‘తపీష్’ (ఉజ్వల్ చోప్రా) నివసిస్తూ ఉంటాడు. చాలా కాలంగా ఆయన పురావస్తు శాఖలో పనిచేస్తూ ఉంటాడు. వేరే ప్రాంతాలలో ఉంటున్న పెద్ద కూతురుకుగానీ .. చిన్నకూతురు ‘అలీషా’ (ఆశా నేగి)కిగాని ఆయన నుంచి కొన్ని రోజులుగా కాల్స్ వెళ్లవు. ఆయన నుంచి అలీషాకి ఒక వాయిస్ మెసేజ్ వస్తుందిగానీ ఆమెకి అర్థం కాదు. దాంతో ఆమె తన తండ్రిని వెతుక్కుంటూ బంగ్లాకి వస్తుంది. అయితే చాలా రోజులుగా ఆయన ఇంటికి రాలేదనే విషయం ఆమెకి అర్థమవుతుంది. అలీషా నేరుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి తన తండ్రి కనిపించడం లేదని ఫిర్యాదు చేస్తుంది. దాంతో పోలీస్ ఆఫీసర్ ‘బాబా’ రంగంలోకి దిగుతాడు. ఇన్వెస్టిగేషన్ లో అతనికి సహకరించడం కోసం అలీషా అతని కూడానే ఉంటుంది. అదే సమయంలో అక్కడికి కాస్త దూరంగా ఉన్న ‘తమోఘాటి’ అనే ప్రాంతంలో, మహాదేశ్ అనే మాంత్రికుడు క్షుద్రపూజలు చేస్తుంటాడు. తన దైవమైన ‘వక్రసింఘ’ ఆగమనం కోసం అతను ఎదురుచూస్తుంటాడు. తన అనుచరులతో అతను కూడా తపీశ్ కోసం వెతికిస్తుంటాడు.ఆ ఊళ్లో భూతాలు తిరుగుతున్నాయనే ఒక ప్రచారం జరుగుతూ ఉంటుంది. మరో వైపున మేకలు చనిపోతూ ఉంటాయి .. మనుషులు హత్య చేయబడు తుంటారు. అలాంటి పరిస్థితులలో తపీశ్ సన్నిహితుడైన ‘గిరి’ నుంచి అలీషాకి కాల్ వస్తుంది. కొన్ని రోజుల క్రితం కొన్ని రహస్య వస్తువులు తవ్వకాలలో తపీశ్ కి లభించాయనీ, వాటి కారణంగా తపీశ్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని చెబుతాడు. ఈ విషయాలు ‘తల్వార్’కి తెలియనీయవద్దని హెచ్చరిస్తాడు.

రష్మికకు అండగా విజయ్ దేవరకొండ ట్రోలింగ్‌పై స్ట్రాంగ్ కౌంటర్!

తన అర్ధాంగి రష్మిక మందన్న సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌కు హీరో విజయ్ దేవరకొండ గట్టిగా బదులిచ్చారు. ఆమెకు మద్దతుగా నిలుస్తూ, నటీనటులు, రాజకీయ నాయకులపై జరిగే ట్రోలింగ్‌లో ఎక్కువ భాగం ఉద్దేశపూర్వకంగా సృష్టించిందేనని వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరూ కలిసి నటిస్తున్న ‘రణబాలి’ చిత్ర ప్రమోషన్లలో భాగంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశంపై చర్చ జరిగింది.వివరాల్లోకి వెళితే, రష్మిక ఎప్పుడూ పాజిటివ్‌గా, నవ్వుతూ కనిపించడాన్ని కొందరు ‘ఓవరాక్షన్’ అంటూ ట్రోల్ చేస్తున్న విషయంపై ఆమె స్పందించారు. “వ్యక్తిగతంగా, మంచితనం బలహీనత కాదని నేను నమ్ముతాను. చుట్టూ చాలా నెగటివిటీ ఉన్నప్పుడు నేను దయతో ఉండాలనుకుంటున్నాను. కొంత సానుకూలతను పంచాలనుకుంటున్నాను. దీన్ని ఎవరైనా ఓవరాక్షన్ అని పిలిచినా నాకు ఫర్వాలేదు” అని రష్మిక స్పష్టం చేశారు.అంతేకాకుండా, “అందరూ అందరికీ నచ్చాల్సిన అవసరం లేదు. నేను ఇలా ఉండటానికే ఇష్టపడతాను, ఇలా ఉండటం నాకు చాలా సంతోషాన్ని ఇస్తుంది. ఎందుకంటే ఇదే నా నిజమైన వ్యక్తిత్వం. ఎవరినో సంతోషపెట్టడానికి నేను నటించలేను” అని ఆమె తేల్చి చెప్పారు.ఈ చర్చలో జోక్యం చేసుకున్న విజయ్ దేవరకొండ, రష్మికకు మద్దతుగా నిలిచారు. “ఒక వ్యక్తిని కలవకుండా, వారితో సమయం గడపకుండా వారి వ్యక్తిత్వంపై అంత బలమైన అభిప్రాయానికి ఎలా రాగలుగుతారు?” అని విజయ్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పలు అకౌంట్ల ద్వారా తప్పుడు ప్రచారాలను సులభంగా సృష్టించి, వ్యాప్తి చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.



రజనీకాంత్ ‘జైలర్ 2’ ట్రైలర్ వచ్చేసింది

పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో వేట మొదలుపెట్టిన టైగర్

సూపర్‌స్టార్ రజినీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘జైలర్ 2’ సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన పవర్‌ఫుల్ ట్రైలర్‌ను సోమవారం చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ విడుదల చేసింది. ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలు, ఆకట్టుకునే సంభాషణలతో నిండిన ఈ ట్రైలర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.“టైగర్ ముత్తువేల్ పాండియన్ తిరిగి వచ్చాడు. వేట మొదలైంది!” అనే క్యాప్షన్‌తో సన్ పిక్చర్స్ సోషల్ మీడియాలో ఈ ట్రైలర్‌ను పంచుకుంది. ట్రైలర్ ప్రారంభంలో, నటుడు సూరజ్ వెంజరమూడు పాత్ర తన వద్ద బందీగా ఉన్న వ్యక్తిని ప్రశ్నించడంతో మొదలవుతుంది. “గత రెండు నెలల్లో ఈ పని చేసిన వ్యక్తి గురించి నీకు ఏమైనా తెలిసిందా?” అని అడగ్గా, “నాకే కాదు, నువ్వు కూడా అతడిని కనిపెట్టలేవు” అని బందీ సమాధానమిస్తాడు. కేవలం సూరజ్ పాత్రే కాకుండా, చాలా మంది విలన్లు తమకు జరుగుతున్న నష్టం వెనుక ఎవరున్నారని తలలు పట్టుకుంటున్నట్టు ట్రైలర్‌లో చూపించారు. ఆ తర్వాతే టైగర్ ముత్తువేల్ పాండియన్‌గా రజినీకాంత్ స్టైల్‌గా ఎంట్రీ ఇస్తారు.కథనం ప్రకారం, ముత్తువేల్ పాండియన్ ఒక డ్రైవర్‌గా నటిస్తూ అండర్‌కవర్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. విలన్ల నెట్‌వర్క్‌లో ఇంకా పెద్ద తలలు ఎవరైనా ఉన్నారా అని కనిపెట్టేందుకే అతను ఈ వ్యూహం పన్నినట్టు ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. తన శత్రువులను అంతం చేయడానికి టైగర్ స్నైపర్లను ఉపయోగించగా, తాము కూడా స్నైపర్లను వాడగలమని విలన్‌గా నటిస్తున్న ఎస్.జె. సూర్య చెప్పడం ఆసక్తిని రేపుతోంది.ఈ ట్రైలర్‌లో రజినీకాంత్, విద్యా బాలన్ మధ్య జరిగే సంభాషణ కూడా ఆకట్టుకుంటుంది. “టీ తాగుతారా, కాఫీ తాగుతారా?” అని ఆమె అడిగితే, సున్నితంగా వద్దని ఆయన అంటారు. దానికి ఆమె, “ఆప్షన్ టీ లేదా కాఫీకి మధ్య మాత్రమే, తాగడమా వద్దా అని కాదు” అని బదులివ్వడం గమనార్హం. “కల్పక్స్” అనే భయంకరమైన వ్యక్తుల గురించి ఒకరు హెచ్చరించగా, “అయ్యో, నాకు తెలియదే.. చూద్దామా?” అని రజినీ నవ్వుతూ చెప్పే డైలాగ్ ఆయన పాత్రలోని ధైర్యాన్ని తెలియజేస్తుంది. పాత కాలం రౌడీయిజానికి, ఇప్పటి ట్రెండ్‌కు తేడా వివరిస్తూ, “శత్రువులందరినీ ఒకేచోటకి చేర్చి బాంబు పెట్టడమే ఇప్పటి స్టైల్” అని రజినీ చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్ ట్రైలర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఇదివరకే విడుదలైన రిలీజ్ డేట్ టీజర్‌లో వినాయకన్ పాత్ర “నన్ను చంపి నువ్వు ప్రశాంతంగా ఉండలేవు. నా వెనుక పెద్ద ప్రపంచం ఉంది. ఎవరు, ఎప్పుడు, ఎలా వస్తారో నీకు తెలియదు. నీ జీవితం నరకంగా మారుతుంది” అని హెచ్చరించడం తెలిసిందే. దానికి కొనసాగింపుగా ఈ ట్రైలర్ ఉండటంతో



సినిమాపై ఉత్కంఠ పెరిగింది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com